సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
గురువారం 13 జూన్ 2024
పేజీలు : 11

# ఎస్ఎన్‌డీపీ పనులను వేగవంతం చేయాలి



## సమీక్ష సమావేశంలో కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 12) : ఎస్ఎన్‌డీపీ పనులను వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధ వారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్‌తో కలిసి, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎస్ఎన్‌డిపి) పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మిగతా 2లో

## మధ్యాహ్నం 12 దాటినా పత్తాలేని

# మాడ్గుల రెవెన్యూ అధికారులు

- కంప్యూటర్ ఆపరేటర్లు మినహా ఖాళీగా దర్శనమిచ్చిన తహసీల్ధార్,నాయబ్ తహసీల్ధార్‌ల కుర్చీలు
- వివిధ పనులపై తహసీల్ధార్ కార్యాలయానికి వచ్చి గంటల తరబడి పడిగాపుల్లో మండల ప్రజలు
- సమయపాలనపాటించని అధికారుల తీరుపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలంటున్న స్థానికులు



తహసీల్ధార్ లేక మధ్యాహ్నం వరకు ఖాళీగా దర్శనమిచ్చిన రిజిస్ట్రేషన్ చాంబర్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 12): మండల ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో మాడ్గుల మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించకుండ ఇష్టా రాజ్యంగా విధులకు వచ్చిపోతున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మిగతా 2లో



తహసీల్ధార్ కార్యాలయం వద్ద పడిగాపుల్లో వివిధ పనులపై వచ్చిన ప్రజలు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు

# రాష్ట్ర ప్రభుత్వం కృషి





### ★ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 12)ః పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మెగా డీఎస్సీ చేపడతామని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేరెల్లి గ్రామం జడ్‌పిహైస్కూల్ నందు పాఠశాలల పునః ప్రారంభం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి పెట్టిందని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు డీఎస్సీ చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మిగతా 3లో

# గత పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 12) : తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ధ్వంసమైన విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెడుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అ న్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో



## అక్రమ వెంచర్లు..

# అడ్డగోలు అమ్మకాలు

★ ఫాం ల్యాండ్ పేరుతో రియల్ దందా ★ నాలాను వదలకుండా లేఔట్ ★ ప్లాట్ల మధ్య హద్దులుగా మొక్కలు



ఫామ్ ల్యాండ్‌లో మట్టి రోడ్డు

3 లో

కీసర క్రైం, మేజర్ న్యూస్ (జూన్ 12)ః రియల్ వ్యాపారం పక్కదారి పడుతోంది...

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యేలు

★ ఘనంగా ఎంపీ, ఎమ్మెల్యేలను సన్మానించిన ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



3 లో

సమావేశంలో మాటాడుతున్న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

# మధ్యాహ్నం 12 దాటినా పత్తాలేని మాడ్గుల రెవెన్యూ అధికారులు



ఖాళీగా దర్శనమిస్తున్న నాయబ్ తహసీల్దార్ కుర్చీ

**మొదటిపేజీ తరువాయి...** కాగా బుధవారం ఉదయం 10-30 గంటలకు మాడ్గుల తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని అధికారుల రాకకొరకు వేచివుండి పేర్లు వెల్లడించడానికి ఇష్టపడని పలువురు రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు మండల పాత్రికేయబృందం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలు దాటినా కూడ తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ కుర్చీలు ఖాళీగా దర్శనమివ్వగా 12గంటల 10 నిమిషాలకు తహసీల్దార్ వాహనం మండల పరిషత్ ఆవరణలోకి ఎంటర్ అయ్యింది. కాగా నాయబ్ తహసీల్దార్ మధ్యాహ్నం దాటినా అతిగతీలేకపోవడంతో ఆయనను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా తాను శనివారం వరకు సెలవులో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా సమయపాలన పాటించకపోవడంతో మండల ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్ళగా తాను కోర్టు పనిమీద వెళ్ళడం వల్ల ఆలస్యమైనట్లు తెలిపారు. కాగా తరుచు మధ్యాహ్నం దాటాకే మీరు విధులు వస్తున్నట్లు ఆరోపణలున్నాయని తహసీల్దార్‌ను అడిగతే అలాంటిదేమి లేదని దాటవేశారు. ఏది ఏమైనా మాడ్గుల మండల తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వశాఖల పనితీరుపై మండల ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహించకుండ సమయపాలన పాటించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు

– అమ్మ ఆదర్శ పాఠశాలలతో మరింత ప్రోత్సాహం

– బడి ప్రారంభమైన తొలిరోజే... పాఠ్యపుస్తకాలు, యూనీఫామ్ అందజేత



మొయినాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 12) : సర్కారు బడుల్లో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను కూడా బోధించడం జరుగుతుందని బాకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ్మారావు, మండల పరిషత్ ప్రాథమకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి అన్నారు. 2024 విద్యా సంవత్సరానికి గాను జూన్ 12 (బుధవారం) నాడు బడులు పునఃప్రారంభోత్సవ కార్యక్రమం బాకారంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో తొలిరోజే విద్యార్థులందరికీ... ఏకరూప దుస్తులు (యూనీఫామ్), పాఠ్య పుస్తకాల పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పరచి డ్వాక్రా మహిళలను ప్రోత్సహిస్తూ... వారికి ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు విద్యార్థులకు సకాలంలో యూనీఫామ్స్ అందించడంలో ఈ కార్యక్రమం ఉపయుక్తంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ప్రేమలత, విజయలక్ష్మి, సభ్యులు మంజుల, మీనాక్షి, లక్ష్మి, స్వప్న, ఉపాధ్యాయులు శివయ్య, నరింలు, సుహాసిని ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గత పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం



**మొదటిపేజీ తరువాయి...** గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడంవల్ల విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలలకు పంపించారని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి అందరు వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి: కలెక్టర్ విద్యార్థులు చిన్నతనం నుంచి కష్టపడి చదవాలని, చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన 50మందికిపైగా విద్యార్థులు పదవ తరగతిలో 10జీపీఏ సాధించడం శుభ పరిణామమన్నారు. జిల్లా వ్యాప్తంగా 25పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉపాధ్యాయులపైనే భారం వేస్తే సరిపోదని, తల్లిదండ్రులు సైతం శ్రద్ధ తీసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తులో భాగస్వాములు కావాలన్నారు. చిన్నతనం నుంచే తల్లిదండ్రులు తమ పిల్లలను సోషల్ మీడియా, చెడు వ్యసనాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలను కలెక్టర్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా విద్యార్థులకు అంధజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సుశేందర్, ఎంఈఓ శంకర్ రాథోడ్, తహశీల్దర్ పార్థసారధి, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీలత, ఐసీడీఎస్ విజయలక్ష్మి, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, మహ్మద్‌సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 12): రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చి పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ కుంటుపడిందని, కనీస సౌకర్యాలు కల్పించకుండా పాఠశాలల్లో అదనంగా కళాశాలను ప్రారంభించారని ఆయన ఆరోపించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులను, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ సర్దార్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అందుకోసం తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పని సరిగా ప్రభుత్వ బడులకు పంపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడంతో పాటు ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, నోటు బుక్కులు అందిస్తున్నట్లు వివరించారు. బడి బయట ఉన్న బడి ఈడు పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఆమనగల్లులో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని, త్వరలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లాలో నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ త్వరలో పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో ఒక్క విద్యార్థి ఉన్న విద్యాబోధన అందిస్తామని పాఠశాలను మూసివేసే ప్రసక్తి లేదని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఎంపీటీసీలు నిట్ట మంగమ్మ నారాయణ, కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ డైరెక్టర్లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జూన్ 12) :తెలంగాణ మోడల్‌స్కూల్‌లో పనిచేస్తున్న పిజికల్ డైరెక్టర్లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యాశాఖ కమిషనర్ దేవసేనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంద్రప్రదేశ్‌లో ఉన్నప్పటి నుంచి జీవో 254 ప్రకారం ఔట్ సోర్సింగ్ పద్దతిలో పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు మినిమం టైం స్కేల్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాఘవేందర్‌రెడ్డి, సతీష్, వేద, ప్రకాష్, చందర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 12) : మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, దుస్తులను జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్దతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ, సీసీ జైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఝాన్సీ, ఉపాధ్యాయులు, మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్‌డీపీ పనులను వేగవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** మీర్పేట్, బడంగ్ పేట్, జల్ పల్లి మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న రాష్ట్ర స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎస్ఎన్‌డిపి) పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నాలా ప్రాజెక్టు కింద జరుగుతున్న పలు కాలువ పనులను అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ప్రణాళికలు తయారు చేసి, వాటి వివరాలు అందజేయాలని తెలిపారు. మున్సిపాల్టీల పరిధిలోని నాలా పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటే స్థానికులకు ముంపు సమస్య ఉండదని, ప్రాణ నష్టం వంటివి వాటిల్లకుండా ఉంటుందన్నారు. వచ్చే వర్షాల ద్వారా పౌరులు ఇబ్బందులు ఎదుర్కోకుండా, ప్రమాదాలను నివారించడానికి సైట్ల వెంట హెచ్చరిక బోర్డులు, మొబైల్, మినీ మొబైల్ స్టాక్ టీములను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నాలా పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారి యంత్రంగాలు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. వర్షాలు కురిసినా, పనులు అంతరాయం లేకుండా కొనసాగించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కందుకూర్ అర్డీఓ సూరజ్ కుమార్, మీర్పేట్, బడంగ్ పేట్, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యేలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 12): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అధ్యక్షతన బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా తాండూర్ శాసనసభ్యులు బి. మనోహర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వర్షకాలం ప్రారంభం అవ్వడంతో గ్రామాలలో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయని విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమావేశం దృష్టికి సర్పంచులు, ఎంపిటిసిలు తీసుకువచ్చారు. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉందని అధికారులు స్పందించకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని ఎంపిటిసిలు సభ దృష్టికి తేగా సంబంధిత అధికారులు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల మధ్య బిటి రోడ్డు నిర్మాణంలో ఉండగా లక్ష్మినారాయణపుర్,యాలాల, అగ్గనూర్ నుండి ఎన్కెపల్లి,చెన్నారం, పగిడిపల్లి, నుండి కొడంగల్ మండలం నాగారం వరకు కంకర పరిచి వదిలివేయడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వర్షాకాలం కొనసాగుతున్న సందర్భంలో గ్రామాలలో పారిశుద్ధంపై పట్టించుకునే వారు లేరని పలు గ్రామాల ఎంపీటీసీ ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చివరి సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాండూర్ శాసనసభ్యులు బి మనోహర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వెనుకబడిన యాలాల్ మండలానికి ఎక్కువగా నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి సర్వసభ సమావేశానికి ఎమ్మెల్యే ఐదు సంవత్సరాలు ఎంపీటీసీలు గ్రామంలో ఉన్న సమస్యను సభ దృష్టికి తీసుకురావడం అభినందనలు అని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా జుంటుపల్లి శివసాగర్ ప్రాజెక్టు క్రింద ఎక్కువ మంది రైతులు ఆధారపడి జీవనం ఇస్తున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి జుంటుపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి నోచుకోవడం లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి అసెంబ్లీలో ప్రాజెక్టు అత్యధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రస్తావించారు,ప్రాజెక్టు డిపిఆర్ సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. రోడ్ల సమస్యలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రైతులకు ముఖ్యంగా విత్తనాలు సకాలంలో అదేవిధంగా చూడాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈటివల్ల పట్టుబడ్డ పగిడ్యాల గ్రామంలో నకిలీ విత్తనాల గురించి అరా తీశారు వాళ్లపై ఇలాంటి చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇద్దరు వ్యక్తులపై కేసు చేశారని తెలిపారు. రైతులకు ఏలాంటి సమస్య వచ్చినా తమ దగ్గరకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. నూతన గ్రామపంచాయతీలో 19 భవనాలు గ్రామంలో నిర్మాణం చేయకపోవడంపై వెంటనే పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సెక్రెటరీలకు అవగాహన కల్పించాలని ప్రతి గ్రామంలో ఏంటి వ్యాధులు ప్రభాలకుడ చూడాలని ఎమ్మెల్యే సూచించారు. చేవెళ్ల ఎంపీ గెలిచిన తర్వాత మొదటిసారిగా యాలాల సర్వసభ సమావేశానికి వచ్చిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడ్డ ప్రాంతాన్ని కేంద్రం ప్రభుత్వంతో కలిసి అధిక నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో ఇద్దరం కలిసి తాండూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో వైస్ ఎంపిపి రమేష్, యాలాల్ పిఎసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి, కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, మాజీ ఎంపీపీ పురుషోత్తంరావు, ఎంపిడిఓ పుష్పలీల, ఎమ్మార్వో, ఎంఈఓ వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లు.. అడ్డగోలు అమ్మకాలు



ఫాంమ్‌ల్యాండ్ ప్రధాన గేటు

కీసర క్రైం, మేజర్ న్యూస్ (జూన్ 12): రియల్ వ్యాపారం పక్కదారి పడు తోంది... తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.. రియల్టర్లు ఫామ్ ల్యాండ్ లే అవుట్ల కాన్సెప్టుకు రూపం ఇచ్చి యథేచ్ఛగా తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు.నగర శివార్లలో ఎకరాల కొద్దీ భూములు కొనుగోలుచేసి నాలా కన్వర్షన్,హెచ్ఎండిఏ నుంచి లేఔట్ అనుమతి లేకుండానే ఫామ్ ల్యాండ్ పేరుతో అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. కొనుగోలుదారులకు గజాల్లో ప్లాట్లు అమ్ముతూ గుంటల్లో రిజిస్ట్రేషన్లు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కోడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కీసర మండలంలోని పలు గ్రామాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. అయినా సంబంధిత అధికారు లు 'మామూలు' గా తీసుకుంటున్నారు. కీసర మండలం తిమ్మాయిపల్లి గ్రామం లోని సర్వే నంబర్లు 88, 92 లో ప్రధాన రహదారి ప్రక్కన సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ ల్యాండ్ పేరుతో అక్రమంగా వెంచరు ఏర్పాటు చేసి ప్లాట్లను గుంటలుగా విక్రయిస్తున్నారు. ఈ ఫామ్ ల్యాండ్ గుండా నాల ఉన్నప్పటికీ ఇరిగేషన్ అధికారుల నుండి కనీసం ఎన్ఓసి తీసుకోలేదు.ఇందులో 500 గజల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఫామ్ హౌస్ నిర్మాణం సైతం చేపట్టారు. నిత్యం కాపలా దారులనుంచి లే ఔట్ పనులు కొనసాగిస్తు న్నారు. అటు వైపు వెళ్లిన పంచాయతీ సిబ్బందిని, స్థానికులను బౌన్సర్లలో బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిసింది.. ఇదంతా తెలిసిన ఉన్నతాధికారు లు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.

**ప్లాట్ల మధ్య హద్దులుగా మొక్కలు:**

తిమ్మాయిపల్లి సర్వే నంబర్లు 88, 92 లో ఏర్పాటు చేసిన ఫామ్ ల్యాండ్ లో ఎక్కడా హద్దు రాళ్లు లేకుండా ప్లాట్ల మధ్య హద్దులుగా మొక్కలు నాటి హద్దులు నిర్ధారించారు. రోడ్లు, డ్రైనేజీ, ఎలక్రిటిసిటీ లైనింగ్‌లు లేకుండా గుంటల లెక్కన అమ్మేస్తున్నారు. ఒక గుంటకు 121గజాల చొప్పున లెక్కగడుతు న్నారు. గుంటకు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రేటు కట్టి వ్యవసాయ భూమి కింద రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. నిజానికి కమర్షియల్ లేదా నివాస భూములను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. కానీ ఇక్కడ సాగుభూమి కింద అమ్ముతున్నట్టు చూపి తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కానిచ్చేస్తున్నారు.అంతే కాకుండా అనుమతి లేకుండానే వందల గజాల్లో ఓ గెస్ట్ హౌస్ లు కూడా నిర్మిస్తూ...చిన్న చిన్న పంక్షన్లు చేస్తున్నారు.

**నాలాను వదలకుండా..**

రియల్టర్లు నాలను సైతం కబ్జా చేసి ప్లాట్లుగా అమ్మేస్తున్నారు. సర్వే నంబర్లు 88, 92 లో ఎగువ చెరువు నుంచి వరద నీరు ప్రవహించే కాల్వను మట్టితో పూడ్చేస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ రియల్ దందా పై చర్యలు తీసుకోవాలని సంబందిత జిల్లా అధికారులను స్థానికులు కోరుచున్నారు.

# జుంటుపల్లి ప్రాజెక్టును సందర్శించిన చేవెళ్ల ఎంపీ



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 12): మండల పరిధిలోని జుంటుపల్లి ప్రాజెక్టు అభివృద్ధికి నోచుకోకపోవడంతో చేవెళ్ల ఎంపీగా గెలిచిన తర్వాత మొదటిసారిగా జుంటుపల్లి ప్రాజెక్టు ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అత్యధిక నిధులు తీసుకురావడం జరుగుతుందని ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ముఖ్యం వర్షకాలం ప్రారంభం కావడంతో ప్రాజెక్టు ఆధునీకరణ కోసం వెంటనే రెండు తూములు మరమ్మతు చేయాలని అధికారులకు సూచించారు. జుంటుపల్లి రామస్వామి దేవాలయం ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వంతో అభివృద్ధి చేస్తే బాగుంటుందని దట్టమైన అడవి ప్రాంతాలు కొండలు ఉన్నందున పర్యటక ప్రాంతం చేయాలని రైతులు సూచించారు. వారివెంట యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బిజెపి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు యు కుమార్,తాండూరు అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్,బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, నందు జుంటుపల్లి బీజేపీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, కాశీనాథ్, అక్కంపల్లి మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్,దస్తప్ప రైతులు యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు

# రాష్ట్ర ప్రభుత్వం కృషి

మొదటిపేజీ తరువాయి...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా బోదన చేయుటకు ఏర్పాటు చేసిందని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనూ అందించడం జరుగుతుం దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యాను బలోపేతం చేయడానికి తల్లితండ్రులు, ప్రజప్రతినిదులు సహకారం అందించాలన్నారు. బడి బాట, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిందని, మెగా డి ఎస్సి తో ఉపాధ్యాయుల కొరత తీరుతుందని అన్నారు. పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత మీా అందరి పై ఉందన్నారు.8,9,10 తరగతులు చదివే విద్యార్థులకు డిజిటల్ విద్య అందించేందుకు టి వి , విద్యుత్, వైఫై ఏర్పాటు చేసి నిష్ణాతులైన ఉపద్యాయులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కోడ్ కి ముందే ప్రభుత్వం తెలంగాణ లో 26872 పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మౌలిక వసతులు, డ్రింకింగ్ వాటర్,టైలేట్స్, మరమ్మతులు,కలర్స్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. తను,కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన వాళ్ళమేనని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ లేకుండా బట్టలు, మధ్యహ్న భోజనం, అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని,విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత విద్య ను అబ్యాసించాలని అన్నారు.పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్ట్ బుక్స్ యూనిఫాం పంపిణీ చేశారు .జాడ్ పి చైర్మెన్ మాట్లాడుతూ గ్రామ పెద్దల సహకారంతో తల్లితండ్రుల ప్రోత్సాహం తో పాతశాలలను పూర్తిగా బలోపేతం చేయాలన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల ని అన్నారు. పిల్లలు చదువుతోపాటు ఆటలలో ముందుండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు తల్లితండ్రులు పిల్లలు పాఠశాలకు వచ్చే విదంగా చూడాలి, విద్యార్థులకు మంచి విద్యనూ అందించాలన్నారు. రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లయ్య భట్టు మాట్లాడుతూ విద్య ఉంటె ఏదైనా సాదించ వచ్చుని , రాష్ట్ర ప్రభుత్వం టివి ద్వార విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్య క్రమం లో జడ్పీ చైర్మెన్ పట్నం సునితా రెడ్డి, మాజీ జడ్పీటీసీ పట్లొళ్ల రాములు, డీఈవో రేణుక దేవి,ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, ఆర్డిఓ వాసు చంద్ర, ఏంఈఓ బాబు సింగ్, ఎంపిడిఓ నర్శిములు, ఎంఆర్ఓ సజీద బేగం,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు, పాఠశాల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 12):ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికై ప్రభుత్వం అనేక రకాల మౌలిక సదుపాయాలు సమకూర్చడం జరిగిందని పేర్కొన్నారు. బడీడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విద్యను అభ్యసించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్ర, జడ్పిటిసి రాందాస్ నాయక్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఎంపీఓ కరీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ఎంపీటీసీ విజయలక్ష్మి వెంకటేష్, ఏపీఎం శోభ, పంచాయతీ కార్యదర్శి సంతోష్, మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, స్థానిక నాయకులు భీమయ్య, షర్ఫుదిన్, బీమ్ భాస్కర్, పులింగ చిన్న వెంకటేష్, మ్యాజిక్ బస్సు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : నందిగామ ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్





నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 12): ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం కలిగిన, అర్హులైన ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన విద్య లభిస్తుందని నందిగామ మండలపరిషత్ అధ్యక్షురాలు ప్రియాంకశివశంకర్‌గౌడ్ అన్నారు. ఉన్నత స్థాయిల్లో ఉన్నవారంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే అని ఆమె పేర్కొన్నారు. నందిగామ మండలం చేగూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎంపిపి ప్రియాంకశివశంకర్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, వసతుల కల్పనకు పాలక ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని కోరారు. ఇప్పటికే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలతో పాటు పౌష్టికాహరంతో కూడిన మధ్యాహ్నభోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యకమిటి చైర్మన్ చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు నిర్లక్ష్యం ఎందుకు

### – ట్రిబునల్ కేసు ఎత్తేసిన కూడా పనుల్లో కాలయాపన – చింపుల సత్యనారాయణరెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 12) :నేషనల్ హైవే అధికారులు, మేగా కాంట్రాక్టర్ కుమ్మక్కై అప్పా జంక్షన్–మన్నెగూడ నాలుగు లైన్ల రోడ్డును కాలయాపన చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి మండిపడ్డారు.బుధవారం చేవెళ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అప్పా జంక్షన్–మన్నెగూడ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి విస్తరణకు భూసేకరణ పూర్తైన పనులు ముందుకు సాగడం లేదని మండిపడ్డారు. చెట్ల పేరుతో సంవత్సరాల పాటు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. జాతీయ రహదారి పనులకు గత 2018సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, నాలుగులైన్ల రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు భూసేకరణ చేసి రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులకు సైతం ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందన్నారు. రోడ్డు పనులు దక్కించుకున్న మేగా క్రిష్ణారెడ్డి మొదట్లో జేసీబీలు, లారీలు తెచ్చి పనులు ప్రారంభించేలా హడావిడి చేసి చేతులు దులుపుకున్నారన్నారు. కొందరు వ్యక్తులు రోడ్డు పక్కన ఉన్న మర్రి చెట్లు తొలగించవద్దని ట్రిబునల్ ఆశ్రయించారని, తీర ట్రిబునల్‌ను కోర్టు సైతం గత నవంబర్ 6–2023లో రోడ్డు పనులు అపకుండా పనులు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ట్రిబునల్ ఇచ్చిన తీర్పును సైతం నేషనల్ హైవే అధికారులు, సంబంధిత అధికారులు లెక్కచేయకుండా దిక్కరిస్తున్నారని వాపోయారు. ఈ రోడ్డులో నిత్యం ఎంతోమంది రోడ్డు ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నా నేషనల్ హైవే అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని విమర్శించారు. నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యమా... కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. రోడ్డు పనులు చేయకుండా ప్రభుత్వం నుంచి కాలయాపన జరుగుతుందని తప్పుడు నివేధిక ఇచ్చి ప్రభుత్వం నుంచి లక్షల రూపాయాల నష్టపరిహారం దండుకునేందుకు మేగా కాంట్రాక్టర్ క్రిష్ణారెడ్డి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇదే విషయంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పూర్తి ఆధారాలతో కూడిన నివేధిక అందజేస్తామన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గుండాల రాములు, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్‌గౌడ్, నర్సింలు, నాయకులు బాలయ్య, పెంటయ్యగౌడ్, మాణిక్యం, నరేందర్, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి : సవీందర్ చౌహన్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 12): ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి,అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకొవాలని టివిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవీందర్ చౌహన్ అన్నారు. బుధవారం విద్యాశాఖ అధికారి అసిస్టెంట్ ఆఫ్ డైరెక్టర్ అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల పై మౌళిక వసతులను కల్పించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహేశ్వరం నియోజకవర్గంలో అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ తీసుకుంటున్నాయని,మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే అడ్మిషన్ లు తీసుకుంటున్నారని,తుక్కుగూడ లో శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం అధికంగా ఫీజు వసూలు చేస్తుందని అన్నారు.పాఠ్య పుస్తకాలుకు ఒక్కొక్క విద్యార్థి నుంచి 6 వేల నుంచి10 వేల రూపాయలు తీసుకుంటున్నారని.టెస్ట్ బుక్స్ స్కూల్ మేనేజ్ మెంట్ అనుసంధానంలోనే నడుస్తున్నాయి.వీటిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో కార్పొరేట్ స్థాయి విద్యా చెపుతామంటు తల్లిదండ్రుల నుండి లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు.



మహేశ్వరం మండల్ మొహబ్బాత్ నగర్ బాష్యం బ్లూమ్ స్కూల్ , కందుకూర్ మండలం లేమూర్ మాంచెస్టర్ గోబ్లల్ స్కూల్ చదివే విద్యార్థికి సుమారు 4 లక్షల రూపాయలు ఫీజ్ తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారు. అలాగే ప్రైవేట్ స్కూల్ యజమాన్యం వారు విద్యార్థులకు కావలసిన పుస్తకాలు యూనిఫాం అందిస్తున్నరని , క్వాలిఫైడ్ కానీ టీచర్ల తో బోధన చేపిస్తున్నారని అన్నారు. ప్లే గ్రౌండ్, పార్కింగ్ ప్లేస్, ఫిట్ నెస్ లేని బస్సులు నడిపే యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## విద్యార్థినికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం....



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 12): మణికొండ మున్సిపల్‌లోని మణికొండ రెడ్డి ఫౌండేషన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి చదువులలో ముందంజగా ఉన్న విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతో సంఘ సభ్యులు వేమూరి తిరుమల్‌రెడ్డి అనారోగ్య సమస్యలతో భాదపడుతుండడంతో ఆర్థిక పర్థిస్థితి అంత ఒతగా ఉండగా అతని కమార్తె పై చదువుల నిమిత్తం 50వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మణికొండ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కూచికుల్ల నరేందర్‌రెడ్డి, కందాడా శ్రీకాంత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటరమణరెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలి

### విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 12):విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం దామోదర్ సచిన్ సోనీ తో కలిసి కౌన్సిలర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని,చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించిన దామోదర్ సచిన్ సోనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ అధ్యక్షురాలు సత్యమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమంత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన

★ జడ్పి సీఈవో కృష్ణారెడ్డి ★ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 12) : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన అందుతుందని జడ్పి సీఈవో కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో నర్సరీ, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, మంచాల గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీని పరిశీలించారు.అనంతరం నోముల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను అందిచడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి తల్లితండ్రులు ర్థిక ఇబ్బందులకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల శంకర్, ఎంపీటీసీ పల్లాటి జయానందం, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ యంపల్ల నవనీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యే బడిబాట లక్ష్యం : కౌన్సిలర్ ఎరుకల శివకుమార్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జూన్ 12): నాణ్యమైన విద్యే బడిబాట లక్ష్యంగా కొనసాగుతుందని బీజేపీ ఫ్లోర్‌లీడర్ ఎరుకల శివకమర్‌గౌడ్ అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా తుక్కగూడ మున్సిపాలిటీ రవిరాల బాలుర ఉన్నత, బాలికల ఉన్నత ప్రాథమిక పాఠశాలలో పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలను ప్రధానోపాధ్యాయులతో కలసి పంఫిణీ చేశారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,తదితరులు.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (జూన్12):ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి విద్య లభిస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ అన్నిరకాల విద్యాసంస్థలు తెరుచుకున్నాయి. 48 రోజుల వేసవి సెలవుల అనంతరం పిల్లలు ఉత్సాహంగా బడి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ ప్రారంభమైంది.బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ 26 వేల ప్రభుత్వ పాఠశాలలకు 11 వందల కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. గత పదేళ్లల్లో విద్య నిర్వీర్యం అయిందని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మండల ఎమ్మార్వో వెంకటేష్,విద్యాధికారి సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మూర్తి, ఏపీఓ పద్మారావు, మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, లక్ష్మణ్, చందర్ నాయక్ ,రాము నాయక్, సిద్ధార్థ మదని, పవన్ ఠాకూర్, బుచ్చిరెడ్డి, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

# విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మనోమర్‌రెడ్డి



పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.

దోమ, మేజర్ న్యూస్ (జూన్ 12)ః దిర్సంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించడం జరిగింది అని అన్నారు. కావున విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠశాలలోని చదివే విధంగా ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చెయ్యాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ ఎంపీపీ అనసూయ, దోమ మండల స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, ఎంపీడీఓ మహేష్ బాబు, విద్యాధికారిహరిచంద్ర, నోడల్ ఆఫీసర్ వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్సంపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రావు, పీస్ దిర్సంపల్లి, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ నవాజ్ రెడ్డి, రాములు గౌడ్, రాజు నాయక్, సత్తయ్యగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అఖిల్,మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్,ఉపాధ్యాయ బృందం దోమమండలకాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.

# విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలి

● ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించాలి

● రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్

● సిద్దలూర్ ప్రభుత్వ స్కూల్‌లో యూనిఫామ్స్, పుస్తకాల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న శుభప్రద్‌పటేల్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్12)ఃవిద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు.బుధవారం పాఠశాలల పున: ప్రారంభం సందర్భంగా వికారాబాద్ మండలం సిద్దలూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ మరియు హైస్కూల్‌లో విద్యార్థులకు ఆయన జడ్పీవైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, ఎంపీపీ చంద్రకళ కమల్ రెడ్డి తో కలిసి యూనిఫామ్ బట్టలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... . ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ప్రతాప్, నర్సింలు ఏపీఎం లక్ష్మయ్య విద్య కమిటీ చైర్మన్ , నాయకులు కేదర్ నాథ్, దత్తు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి మాతకు పూజలు నిర్వహిస్తున్న శుభప్రద్‌పటేల్.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కాంగ్రెస్ లక్ష్యం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 12):
ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ కొడంగల్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత పాలనలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్నీ సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు.
గతంలో ఎన్నడు లేని విధంగా బుధవారం పాఠశాలల పున ప్రారంభం రోజునే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించడం హర్షణీయం అన్నారు.

# కలెక్టరేట్‌లో రికార్డ్ రూం ప్రారంభం



రికార్డు రూమ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 12)ః మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన రికార్డు రూమ్‌ను కలెక్టర్ గౌతమ్ రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... రికార్డు రూమ్‌లో రెవిన్యూ సెక్షన్‌లకు సంబంధించిన ఫైల్స్ అన్ని రికార్డ్ రూమ్‌లో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఏ,బి,సి, డి, ఇ,ఎఫ్అండ్‌జి మరియు లా ఆఫీస్, ఎస్‌డిసిఎస్‌ఏ, యుఎల్‌సీ అన్ని విభాగాలకు సంబంధించిన ఫైల్స్ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రామ్మోహన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన చిన్నారి

## దిలీప్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందిస్తున్న రాఘవేందర్ గౌడ్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 12)ఃకుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన చిన్నారి దిలీప్ కుమార్ (4) కొన్ని రోజుల నుండి గుండె వ్యాధితో అనారోగ్యం గురై హైదరాబాద్ నిలఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎన్నారై బుయ్యని రాఘవేందర్ రెడ్డి, అభినవ్, తీగల సాయి కిరణ్, బొమ్మలకుంట శ్రీకాంత్, స్నేహితుల కలిసి దిలీప్ కుమార్ కుటుంబానికి 60వేల రూపాయల ఆర్థిక సాయం పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబానికి చెందిన దిలీప్ కుమార్ గుండె వ్యాధితో మృతి చెందడం చాలా బాధాకరం వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామన్నారు. ఆర్థిక సహాయం అందించిన ఎన్ఆర్ఐ మిత్రులకు ఘనపూర్ గ్రామం తరపున కుటుంబం తరపున ధన్యవాదాలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు చీపిరి రాములు, ల్యగల రాజశేఖర్, రాములు, మాసయ్య, సత్తయ్య, కృష్ణ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతమైన విద్య లభిస్తుంది

● ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

● తహసీల్దార్ మురళీధర్



నోటుబుక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు.

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(జూన్12): ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామని తహసిల్దార్ మురళీధర్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో టెక్స్ట్, బుక్స్,నోట్ బుక్స్,యూనిఫాం విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అభిబ్ అహ్మద్,ఎంపీటీసీ ఆనందం,ఉపాధ్యాయులు ఖజా,రవీందర్,సిసి వెంకటయ్య,ఏఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

★ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేత





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 12): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు అన్నారు. ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అన్నోజిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎంపీడీవో బి.సరిత, ఇంచార్జీ ఎంఈవో టి.మనోహర్, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం శుభదాయకమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చేత విద్యా బోధన జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి వాటి బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మెరుగైన నైపుణ్యాలు అందింస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాలల శ్రీశైలం, ఎంఎస్ఓ నర్సిహ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కుమారి, మాజీ సర్పంచ్ కాకి ఇందిరమ్మదశరథ ముదిరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శోభ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఎస్ఎంసీ మాజీ చైర్మన్లు డిల్లి కృష్ణ, డిల్లి యాదయ్య, జక్కుల మహేందర్, విజయ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

★ గూడూరు పాఠశాలలో : బడీడు పిల్లలను బడిలో చేరాలని ప్రధానోపాధ్యాయులు కిషన్ కోరారు. పాఠశాల ప్రారంభం సందర్భంగా మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరం 2023-24 లో పదవ తరగతి విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణ సాధించారని పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సువిశాల తరగతి గదుల ఉండి విద్యా బోధన ఉంటుందని, తల్లితండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎండి అయూబ్, మృణాళిని, ఓం కారం, ఎండి.బషీర్, వెంకటేశం, శ్రీదేవి, అంజలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రగతి పథంలో పురోగమించాలి

★ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రజా ప్రతినిధులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 12): విద్యార్థులు ప్రగతి పథంలో పురోగమించాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రజాప్రతినిధులు కోరారు. బుధవారం పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు ఏకరూప దుస్తులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ చిగురింత పారిజాత రెడ్డి మాట్లాడుతూ....విద్యార్థులు ప్రగతి పథంలో పురోగమించాలంటే పాఠ్యపుస్తకంలో ఉన్నటువంటి అన్ని విషయాలు తెలుసుకోవాలని ఆమె కోరారు. పాఠ్య పుస్తకాల తో పాటు నోట్ బుక్కులు యూనిఫామ్ రేషన్ అందజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ మాట్లాడుతూ... గత పది రోజుల నుండి కీర్తిశేషులు జయశంకర్ సార్ పేరు మీద బడిబాట కార్యక్రమం జరుగుతున్న సంగతి తెలిసిందే అయితే పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసు కానీ తెలంగాణ కోసం పోరాటం మొదటి నుంచి చేసిన కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ గురించి తెలియక పోవడం దురదృష్టకరమని, దీనివల్ల విద్యార్థులకు అభివృద్ధి కావాలనే కోరిక పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు కీర్తిశేషులు జయశంకర్ పేరు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే తెలంగాణ ఉద్యమానికి అర్థం లేదని అన్నారు. విద్యార్థి విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నాయకులు ఎర్ర జైహింద్,రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి,గట్టు బాలకృష్ణ,పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డికి రాష్ట్ర క్యాబినెట్‌లో స్థానం కల్పించాలి

– కాంగ్రెస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 12):తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు పర్యాయాలు శాసనమండలి సభ్యులుగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడి, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేతగా పేద, మధ్యతరగతివర్గాల పిల్లలకు ఫీజు రాయితీతో ఉన్నత విద్యనందిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో స్థానం కల్పించాలని మాడ్గుల మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు, లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ప్రధాన కార్యదర్శి నేనావత్ హరిలాల్‌నాయక్ కోరారు. కసిరెడ్డి నారాయణరెడ్డికి మంత్రిపదవి దక్కితే కల్వకుర్తి నియోజకవర్గం మరింత ప్రాధాన్యత సంతరించుకొని అభివృద్ధ చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ రాజునాయక్, దుబ్బతాండ కాంగ్రెస్ నాయకులు నేనావత్ రాజునాయక్, కూభ్యతాండ గిరిజనసంఘ నాయకులు నేనావత్ నరేందర్‌నాయక్‌లతో కలిసి హరిలాల్‌నాయక్ విలేకరులతో మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవకు పాటుపడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డికి రాష్ట్ర క్యాబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా అవకాశం కల్పించేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయంలో కల్వకుర్తి నియోజకవర్గం నుండి గతంలో మాడ్గులకు చెందిన దివంగత సూధిని జైపాల్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర మంత్రిగా, జక్కుల చిత్తరంజన్‌దాస్‌లు రాష్ట్ర మంత్రిగా పనిచేయగా తెలంగాణ ఆవిర్భావ అనంతరం గడిచిన పదేండ్ల కాలంగా ఇక్కడివారికి మంత్రి పదవి దక్కలేదని హరిలాల్ నాయక్ వివరించారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి స్థానం కల్పించడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండ బడుగు, బలహీనవర్గాలకు మేలు చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 12)ః విద్యార్థులు సెలవులు ముగించుకొని నూతన విద్యాసంవత్సరం 2024-25 ప్రారంభం కావడంతో మనికొండ మున్సిపల్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనికొండ మున్సిపల్‌లోని ప్రైమరి స్కూల్‌లో ఉచిత పాఠ్య పుతకాలు మరియు యూనిపామ్స్‌ని పంపిణీ చేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్యానాయక్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, రవికాంత్‌రెడ్డి, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కేంద్ర మంత్రులను కలిసిన కొలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 12): నిన్న నూతనంగా మం త్రివర్గంలో చేరిన పార్ల మెంటు సభ్యులను మహే శ్వరం నియో జకవర్గం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ గౌరవపూర్వకంగా కలిసి వారిని శాలుహాలతో సత్కరించారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులను కొలన్ శంకర్ రెడ్డి కలిసిన వారిలో జోగేందర్, దీపాచ్చాండ్ మురళి, లక్ష్మణ్ ,దీప్ చంద్ , ఆర్కే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అనంతరం కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణలో 8 ఎంపీ సీట్లు రావడం సంతోషకరంగా ఉందన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

★ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతి ★ చిత్తాపూర్‌గ్రామ అఖిలపక్ష నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 12) : మండలంలోని చిత్తాపూర్ గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 92 లో గల మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ చిత్తాపూర్ గ్రామ అఖిలపక్ష నాయకులు బుధవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పచ్చని పంట పొలాల మధ్యన మైనింగ్ ఏర్పాటు చేస్తే రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడతారని, పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మైనింగ్ అనుమతులు రద్దు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దన్నే భాషయ్య, బొడ్డు నాగరాజు గౌడ్, రావుల జంగయ్య, రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

–చేవెళ్లలో బాలుర పాఠశాలలో బడిబాట కార్యక్రమం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 12) ఃప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తహసీల్దార్ కృష్ణయ్య, మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ఎంపీడీవో హిమాబింధు అన్నారు. మొదటిరోజు పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో చేవెళ్ల బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాట, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్, టెస్ట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంది

## • ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 12)ః ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలల పునః ప్రారంభంలో భాగంగా మండల విద్యాధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో తాండూరు మండలం కరన్‌కోట్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్త కాలతోపాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. పాఠశాలలను దేవాలయాలుగా మార్చడానికి అమ్మ ఆదరణ పథకం కింద కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తుందని, అందులో భాగంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కొందరు దుండగులు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నీటి కుళాయిలను ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో మూడు అదనపు గదులు మంజూరు చేస్తామన్నారు. తాండూరు నుంచి కరన్కోట్ రోడ్డు మార్గంలోని గౌతాపూర్ వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డును త్వరలోనే పూర్తి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్ ఎస్.రవీందర్ గౌడ్, తహసీల్దార్ తారాసింగ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, -నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ శరణుబసప్ప, ఎంపీటీసీలు వసంత్ కుమార్, శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఉత్తంచంద్, మురళిగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నె నాగప్ప, జగదీశ్వర్, తుపాకుల బసప్ప, స ధాకర్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, పంచాయతీ అధికారి రతన్సింగ్, విద్యా కమిటీ చైర్పర్సన్లు శివమ్మ, భవానీ, రాంచంద్రారెడ్డి, మల్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం -మండల పరిధిలోని సంగెంకలాన్ గ్రామంలో ఎంపీపీ ఎస్.అనితాగౌడ్, గౌతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నె నాగప్ప, రాంచంద్రారెడ్డి తదితరులు ఆయా గ్రామాల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చరణ్ బసప్ప, పిఏసిఎస్సి చైర్మన్ రవి గౌడ్ ఎంపీటీసీ వసంత్ కుమార్ ఎంపీటీసీ శివకుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భవాని ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, మురళి గౌడ్ కాంగ్రెస్ పార్టీకి మండల అధ్యక్షుడు నాగప్ప, జగదీష్, రామచంద్రారెడ్డి, రాసనం మల్ రెడ్డి,వడ్డే శ్రీనివాస్, సుధాకర్, జర్నప్ప ఎంపీడీవో విశ్వ ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎమ్మార్వో తారా సింగ్, ఎంపీవో రతన్ సింగ్, ఏ ఎం ఓ వికారాబాద్ డివిజన్ అధికారి రాము ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రామచం ద్ర, కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు బసప్ప తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం.

# హోటల్స్‌లలో పరిశుభ్రతను పాటించాలి

## మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 12)ః
వికారాబాద్ పట్టణంలో ఉన్న హోటల్‌లు, స్వీట్ హౌజ్‌లు, ఫాస్టు ఫుడ్ సెంటర్‌లు, టిఫిన్ సెంటర్‌లు పరిశుభ్రతను పాటించా లని వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ జాకిర్‌అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వివిధ హోటల్‌లను అకస్మిక తనికీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆహార పదార్థాల తయ్యారీలో శుద్దమైన మంచి నూనెను మాత్రమే వాడాలని తెలిపారు. నూనె నల్లగా అయ్యేంత వరకు వాడకూడదని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించాలన్నారు. మాంసాహార పదార్థాలను ఫ్రిజ్‌లలో రోజుల తరబడి ఉంచి వాడకూడదని తెలిపారు.

అపరిశుభ్రంగా ఉన్న హోటల్స్‌పై జరిమానా విధించడం జరిగిందని మళ్లీ ఇదే పునరావృతం అయితే హోటల్స్‌లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగప్ప



గౌతపూర్లో...

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 12)ః
విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జెన్నె నాగప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌ తపూర్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు యూనిఫాం లను అందజేశారు. ఈ సందర్భంగా నాగప్ప మాట్లా డుతూ... ప్రభుత్వ పాఠశాల్లో ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థులకు ఉచిత భోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్పుస్తకాలు అందజే స్తోందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమారాణి, నాయకులు రాజుపటేల్, మల్లారెడ్డిలు ఉన్నారు.

## విద్య ద్వారానే ప్రగతి సాధ్యం

### - పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 12) :
విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారుతుంది పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యునిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. బడి ఈడుకలిగిన పిల్లలందరిని బడులలో చేర్పించాలని, మున్సిపాలిటీ పరిధిలోని బాలాకార్మికులను పనులలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హెచ్చరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయుడు శంకర్ నాయక్, కౌన్సిలర్ రవీందర్, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు శేఖర్, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులకు మోమోల జారీ

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (జూన్ 12)ః విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి ంచిన పంచాయతీ కార్యదర్శులపై తాండూరు ఎంపీడీఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గ్రామాల్లో మిషన్ భగిరథ ఇంటింటి సర్వే చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సర్వేల్లో ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగిరథపై సమగ్ర వివరాలు సేకరించాల్సి ఉంది. మిషన్ భగిరథ నీళ్లు వస్తున్నాయా లేదా నల్లా కలెక్షన్ ఉందా అని అడగడంతో పాటు లబ్ధిదారుడిని ఫోటోను కూడా అప్లోడ్ చేయాల్సి ఉంది. అయితే ఈ సర్వేను తాండూరు మండల పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహారించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక్కో పంచాయతీ కార్యదర్శి 50 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. కానీ కొందరు పంచాయతీ కార్యదర్శులు వాళ్ల సర్వే జీరో ఉంది. దీంతో మొత్తం 33 మంది పంచాయతీ కార్యదర్శుల్లో 21 మంది కార్యదర్శులకు మోమోలు జారీచేసినట్లు ఎంపీడీఓ విశ్వప్రసాద్ తెలి పారు. అదేవిధంగా మరో ఆరుగురు పంచాయతీ కార్య దర్శులు విధి నిర్వాహణలో పూర్తిస్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహారించారు. వీరిలో మోన్యానాయక్, అమరేశ్వరి, ఇస్మాయిల్, స్మృతి, అంబిక, ప్రవీణాలు ఉన్నారు. వీరు మూడు రోజుల్లో మోమోలకు సంబంధించిన సమా దానం ఇవ్వవాల్సి ఉందని ఎంపీడీఓ తెలిపారు. ఈ నివేదికను డీపీఓకు అందజేస్తామన్నారు.

## ఎంపి కొండాను సన్మానించిన ఎంపిటిసి నరేందర్ రెడ్డి



ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న గౌతపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 12)ః చేవెళ్ల ఎంపీగా గెలిచిన కొండా విశ్వే శ్వర్ రెడ్డిని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు, గౌతపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి సన్మానించారు. ఎంపీగా గెలిచినమొదటిసారి యాలాల మండలంలో జరిగిన ఓ సమా వేశానికొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. గౌతపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి బుధవారం కొండాను కలిసి శాలువ, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి కూడా ఉన్నారు.

## నిర్మాణ పనులకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తిపై కో-ఆప్షన్ సభ్యుడి ఫిర్యాదు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 12)ః తన ప్లాటులో నిర్మాణం కోసం చదును చేస్తుంటే ఓ వ్యక్తి అతని అనుచరులతో తన పనులకు ఆటంకంకలిగిస్తున్న డంటూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు చిల్ముల జగదీశ్వర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకుపర్వతాపూర్లో బుధవారం కో-ఆప్షన్ సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి విలేకరులతో ఈ విషయం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..నగర పరిధిలోని పర్వతాపూర్ సాలార్జంగ్ కంచలో తాను గతంలో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానని తెలిపారు. అందులో నిర్మాణంకోసం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి గత సంవత్సరం అనుమతి తీసుకుని, విద్యుత్ కనెక్షన్ సైతం పొంది భూమిని చదును చేసే పనులుప్రారంభించానన్నారు. అయితే ఆ ప్లాటు తనదంటూ ఉప్పల్లో నివసించే బాణాల ప్రవీణ్ అనే వ్యక్తి చెల్లుబాటు కాని డాక్యుమెంట్తో ప్లాటువద్దకు తన సహచరులు పలువురిని వెంటబెట్టుకు వచ్చి పనులకు ఆటంకం కలిగించడమే గాకుండా తనపై బెదిరింపులకు పాల్పడి తనప్రతిష్టను దెబ్బతీసే విదంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపై అనుచితంగా ప్రవర్తించి చట్ట విరుద్దంగా వ్యవహరించిన బాణాలుప్రవీణ్ అతని అనుచరులపై వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన మేడిపల్లి పోలీసులను కోరారు.

## మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు



ఎంపిపి పటేల్ విజయ్ కుమార్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 12)ః దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ బాయి రెడ్డి మోహన్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు అని ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ అన్నారు. ఆయన దౌల్తాబాద్ మండలానికి 40 సంవత్సరాలుగా పంచా యతీ అధ్యక్షుడిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిపి గా, జడ్పీటీసీగా పలు పదువుల్లో దౌల్తాబాద్ మండలా నికి ఎన్నో సేవలు ప్రజలకు అందజేశారు. సీనియర్ నాయకులు సేవలు కోల్పోవడం కాంగ్రెస్ పార్టీ తీరని లోటు అని అన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**● జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు ● జిల్లాలోని పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు రూ.12 కోట్లు మంజూరు ● విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూనిఫామ్ల పంపిణీ ● పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్**



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు

మేడ్చల్, మేజర్ న్యూస్(జూన్ 12) : ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం మేడ్చల్ మండలంలోని నూతన్ కల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ గౌతమ్ విచ్చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు పునఃప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు రూ.12 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. తమ పిల్లలను ఉన్నత విద్య వైపు మళ్ళించి ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాలని సూచించారు. గ్రామ పెద్దల సహకారంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాలలను పూర్తిగా బలోపేతం చేయాలన్నారు. నేను కూడ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం వలన ఉన్నత స్థాయిలో ఉన్నానని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అందువలన తమ పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడితో చదువు సంస్కారం



లక్ష్మీ ప్రసన్నకు సర్టిఫికెట్ అందజేసిన కలెక్టర్

రాదని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా మంచి విద్యను అందిస్తారని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ తెలిపారు. నూతన్ కల్ గ్రామంలోని పాఠశాలలో పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన లక్ష్మీ ప్రసన్నకు సర్టిఫికెట్ అందజేశారు. ఆడపిల్లలు మంచి ఫలితాలు సాధిస్తున్నారని మగ పిల్లలు కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదివేందుకు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి మాట్లాడుతూ పునః ప్రారంభ పాఠశాలకు వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని గత సంవత్సరం ఈ పాఠశాల నుండి 10 పాయింట్స్ వచ్చాయని అదే స్ఫూర్తితో ఇంకా చాలా మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమై విద్య అందిస్తున్నామని తెలిపారు. అవగాహన కలిగిన ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పాఠశాలలు తయారు చేయడం జరిగిందని గ్రామంలోని పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాంబశివ రావు, ప్రత్యేకాధికారి రేఖ మేరీ, ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, జడ్పిటిసి అమ్మగారి శైలజవిజయానంద రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యురాలు రుక్సనాయూనిస్ పాషా, డబిల్ పూర్ సొసైటీ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, ఎంపీటీసీ షయిన్ పాషా, ఎంపీడీవో వసంత లక్ష్మి, తహసీల్దార్ శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలసిన కీసర కాంగ్రెస్ నేతలు

**గెలుపు ఆత్మీయతను పంచుకున్న మేడ్చల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షుడు గణేష్(కీసర)**



కీసర,మేజర్ న్యూస్:పట్టబద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నను మేడ్చల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్ అధ్యక్షుడు గణేష్(కీసర) మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఉప్పల్ లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి , మేడ్చల్ జిల్లా మల్లన్న టీమ్ అధ్యక్షుడు గణేష్ లు పార్టీ నేతలతో కలసి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయతను పంచుకున్నారు. 2016 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన నాటి నుండి 2019



హుజురాబాద్ ఎమ్మెల్యే బై ఎలక్షన్ లో, 2021 ఎమ్మెల్సీ పోటీ చేసిన సందర్భంలో నేడు 2024 జరిగిన ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల బై ఎలక్షన్ లోను గణేష్ (కీసర) తనను నమ్మి ప్రయాణం చేశాడని మల్లన్న గుర్తు చేశారు. 2009 నుండి తన నమ్ముకొని కుటుంబ సభ్యుడిగా తమ్ముడు ఉన్నాడని ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపునకు కృషిచేసిన ప్రతి టీం సభ్యుడికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు మల్లన్న ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఏ పదవిలో ఉన్న నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే పోరాటం చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్లపల్లి కృష్ణా రెడ్డి, పోచబోయిన రాజు యాదవ్, మచ్చాని శ్రీశైలం యాదవ్, క్యూ న్యూస్ రిపోర్టర్ రాగుల కిషోర్‌లు పాల్గొన్నారు.

# 19 క్వింటాళ్లు నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 12)ః
దౌల్తాబాద్ మండలంలోని కుదురుమళ్ల గ్రామంలో కమ్మరి వెంకటేష్ అని వ్యక్తి దగ్గర 19 క్వింటాళ్ల 41 బ్యాగుల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండలంలోని కుదురుమళ్ళ గ్రామంలో కమ్మరి వెంకటేష్ దగ్గర 19 క్వింటాల 41 బ్యాగులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ శ్రీశైలం యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను నియమించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎగిరి శెట్టి సత్యం

ఆమనగల్లు, మేజర్న్యూస్ (జూన్ 12): ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో అదనంగా ఉపాధ్యాయులను నియమించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు ఎగిరిశెట్టి సత్యం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఆమనగల్లు లో బుధవారం బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను కలిసిన ఆయన పాఠశాలలో 120 మంది విద్యార్థులు ఏడు తరగతుల గాను ముగ్గురే ఉపాధ్యాయులు ఉండడం వల్లవిద్యార్థులకు విద్యా బోధన ఇబ్బందిగా మారిందని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో విద్యాబోధన సజావుగా సాగేందుకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని ఎమ్మెల్యే కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు సత్యం తెలిపారు.

## జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ వేలం

**9.90 లక్షలకు దక్కించుకున్న షేక్ అమేర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 12):జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం తై బజార్ వేలం పాట నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది అధ్యక్షతన కమిషనర్ వాణి రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ తై బజార్ వేలం పాటలో షేక్ ఆమేర్ 9లక్షల 90వేలకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ఏప్రిల్‌లో నిర్వహించాల్సిన వేలం పాటను ఎన్నికల కారణంగా ఇప్పుడు నిర్వహించడం జరిగిందన్నారు. తై బజార్ వేలంపాట దక్కించుకున్న వారు వచ్చే ఏడాది మార్చి 31 వరకు వీధి వ్యాపారుల వద్ద రుసుంను వసూలు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాము నిర్ణయించిన మేరకే వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ సుదర్శన్, మేనేజర్ నిర్మల, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, వేలంపాటలో పాల్గొన్న మన్సూర్ అలీ, బర్కత్ అలీ,దూడల శ్రీనివాస్ గౌడ్,నవీన్ గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ గుట్కా స్థావరాలపై ఎస్ఓటి పోలీసుల దాడి

**ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 12):అక్రమంగా నకిలీ జర్ద తయారు చేస్తున్న స్థావరంపై మహేశ్వరం జోన్ ఎస్ఓటీ పోలీసులు బాలాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఓటీ పోలీసులు బాలాపూర్ పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం.వాదీ ఏ ఓమర్ కాలనిలో నకిలీ జర్ద తయారు చేస్తున్నారని విశ్వనియా సమాచారం అందుకొని నకిలీ జర్ద తయారు చేస్తున్న స్థావారం పై మహేశ్వరం జోన్ ఎస్ఓటీ పోలీసులు బాలాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జహనుమా ప్రాంతానికి చెందిన సయ్యద్ ఇర్ఫాన్, నిర్వాహకుడు, పరిశ్రమ లో పని చేసే హరి శంకర్ రాజ్ పుత్, విక్రమ్ సింగ్ పార్మర్ లను అదుపులోకి తీసుకోని మూడు సెల్ ఫోన్ లు, హోండా యాక్టీవ వాహనం,రెండు కిలోల ప్లాస్టిక్ కావర్ లు, రెండు హీట్ మెషిన్లు, వెయిటింగ్ మెషిన్, నకిలీ జర్డ్ తయారు చేసే మెషిన్, లూస్ జర్ద 18 కిలోలు, పుదీనా ఒక్క కిలో, హిమాం లిక్విడ్ ఒక్క కిలో, 46,560,ఎం సీంటెడ్ తోభాకో ప్యాకెట్లు స్వాదినం చేసుకొని తదుపరి విచారణ నిమితం బాలాపూర్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

● తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 12)ః ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యంపై నమ్మకం కలిగేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల కేంద్రంలో ఒక కోటి యాభై ఆరు లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జడ్ పి ఛైర్మెన్ సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి ప్రారం భించారు. సభాపతి మాట్లాడుతూ... పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకోలేరని, వారికి మెరుగైన వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలోనే లభించేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసుపత్రు లలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి ఒక రూపాయి ఖర్చు లేకుండా పేద ప్రజలకు వైద్యం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు దృష్టి సారించాలన్నారు. మోమిన్ పేట మండలంలో 43,667 మంది జనాభా ఉన్నారని, వారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవడానికి వీలు లు ఉంటుందని తెలిపారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేలా ప్రతి వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, డిఎంహెచ్వో పల్వాన్ కుమార్, ఆసుపత్రి డాక్టర్ సుజల, తాసిల్దార్ మనోహర చక్రవర్తి, పి ఆర్ ఈ ఈ ఉమేష్ కుమార్, ఎంపీపీ వసంత, జెడ్పి వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్ మాజీ మార్కెట్ ఛైర్మన్ నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్ది న్ సురేందర్ సుభాష్ గౌడ్ మహేందర్ రెడ్డి మల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలు

# ఐటీఐ ప్రవేశాలకు ధరకాస్తుల ఆహ్వానం

## ఐటీఐ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 12)ః జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ విద్యా సంస్థల్లో 2024-2025, విద్యా సంవత్సరానికి మొదటి విడత ప్రవేశానికి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుదవారం ప్రభుత్వ ఐటీఐ అల్వాల్ ప్రిన్సిపాల్/కన్వీనర్ పి. శంకరయ్య ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రవేశాల కోసం జూన్ 14 వ, తేదీలోపు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఐటీఐకి పదవ తరగతి, కొన్ని ట్రేడ్‌లకు 8 వ తరగతి అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎన్ని ఐటీఐ కాలేజీలకైనా ఎన్ని ట్రేడు కోర్సులకైనా ఒకటే ఆన్‌లైన్ దరఖాస్తు సరిపోతుందని వెల్లడించారు. 1.ఎలెక్ట్రిషియన్, 2.పిట్టర్, 3.ఎలక్ట్రానిక్ మెకానిక్,4.మెకానిక్ డీజిల్,5.సివిల్,6.వెల్డర్,7.ప్యాషన్ డిజైన్-టెక్నాలజీ,8.సోలార్ టెక్నీషియస్ మరియు ఎలెక్ట్రికల్ సీట్ల ప్రవేశానికి దరకాస్తులు ఆహ్వానిస్తున్నారని, ఆసక్తిగల అభ్యర్థులు జ్టీజ్ట్ఝ్జ్ఝ్ఝ్ఝ్బ.జౌ౦.జీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫో.నం. 8985415042లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థులు ఎంపిక

## వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



లక్కీ డ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్12)ః బెస్ట్ అవైలేబుల్ పాఠశాలలో వున్న ఖాళీల ప్రవేశాలకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించేందుకు బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ 2024-25 పథకం ద్వారా 3వ,5వ మరియు 8వ తరగతులలో అడ్మిషన్ కొరకు (60) మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. (36) మంది సీట్లకు గాను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి అధికారి మల్లేషం, ఎఓ భూవనేశ్వరి దేవి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, వి.హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిస్తున్నారు

● కౌన్సిలర్ జాకట దేవరాజ్

● విద్యార్థినివిద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యునిఫాంలను అందజేసిన కౌన్సిలర్



**విద్యార్థినివిద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేసిన కౌన్సిలర్ జాకట దేవరాజ్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 12): మేడ్చల్ పురపాలక సంగం పరిధిలోని అత్వెల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు రొయ్యపల్లి సరితామల్లేష్ గౌడ్, వీరమల్ల మానసశ్రావణ్ కుమార్ గుప్తాలతో కలిసి జాకట దేవరాజ్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యునిఫాంలను విద్యార్థిని విద్యార్థులకు జాకట దేవరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకట దేవరాజ్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ చూపారని ప్రభుత్వం సైతం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు విద్యార్థులు అనేక సౌకర్యాలు ఉచితంగా అందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, పురపాలక సంఘం అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలి

## నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్(జూన్,12): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకుపంపించాలని నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ తో కలసి ముఖ్య అతిథిగా హాజరై బడి బాట కార్యక్రమాన్నిప్రారంభించారు.జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 10వ,తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఛైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల హాజరు 90 శాతానికి పైగా ఉంటేనే వాళ్ళు చదువులో రాణిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోప్రతిభ గలఉపాధ్యాయులు ఉంటారని,తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించితమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, రాత పుస్తకాలు అందజేయడమే కాక మధ్యాహ్న భోజన సౌకర్యం ఉందన్నారు.ఈ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ మల్లన్నకు శుభాకాంక్షలు : మాజీ సర్పంచ్ ధర్మేందర్



నల్గొండ - వరంగల్ - ఖమ్మం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న కు చీర్యాల మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కొండల్ రెడ్డి, చిందం అరుణ్ కుమార్, సింగిరెడ్డి శశిధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

కీసర,మేజర్ న్యూస్:

# రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ

● గౌరరం జగన్ గౌడ్ ●మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు : జగన్ గౌడ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 12) : రైతుల పక్షపాతిగా ఉన్న ప్రధాని నరేంద్రమోడీ రైతులకు లాభం చేకూరే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని బీజేపీ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్లంపేట గౌరరం జగన్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మోడీజీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అయినా తర్వాత తొలి సంతకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధిపై చేయడాన్ని బట్టి మోడీ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నా రని అన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో గెలిపించిన ప్రజలకు మోదీ, ఈటల రాజేందర్‌లు రుణపడి సేవ చేస్తారన్నారు.

# నాలలో పూడికతీసే పనులు వేగవంతం చేయాలి

## - పోచారం మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 12) :
నాలలో పేరుక పోయిన చెత్తతో వర్షపు నీరు స్తంభించిపోకుండా పూడిక తీత పనులు చేపట్టడం జరుగుతుందని పోచారం మున్సిపల్ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని చెత్తతో పూడిక పోయిన నాలలో జేసీబీ సహాయంతో పూడికతీత పనులను బుధవారం ఛైర్మన్ పర్యావేక్షించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎక్కడా వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా ప్రతి నాలలో పూడిక తీసేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సూపర్ వైజర్ గాంధారీ అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# మమ్మల్ని ఈ ప్రభుత్వమైనా ఆదుకుంటుందా...?

## ★ఉద్యమ జానపద కళాకారుడు మస్కు మహేష్ ★తమ ఆవేదనను మేజర్ న్యూస్‌తో


పాటలు పాడుతన్న మహేశ్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 12): తెలంగాణ ఉద్యమంలో తమ ఆట-పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు.తెలంగాణ ఏర్పడి దశాబ్దం కాలం పూర్తి అవుతున్న జానపద కళాకారుల జీవితాలలో నిరాశనిస్పృహలతో నిండి ఉన్నారు. తమ జీవితాలు బాగుంటాయని తమ సమయాన్ని వెచ్చించి స్వరాష్ట్రం కోసం తమ ఆట-పాటలతో గ్రామగ్రామాన ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను తీసుకెళ్లారు. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మస్కు కృష్ణ, యాదమ్మ దంపతులకు ముగ్గురు సంతానలో మొదటి కుమారుడు మస్కు మహే ష్ డిగ్రీ, డిప్లమా ఇన్ ఫిలిం రైటింగ్ తెలుగు యూనివర్సిటలో పూర్తి చేశాడు. పాఠశాలలో చదవుతున్న రోజులలో జానపద పాటలపై మక్కువతో తెలంగాణలో ప్రముఖ ఒగ్గు కథ రీతిలో పాడటం నేర్చుకుని జానపదపాటలు పాడడం మొదలు పెట్టాడు.

★ మలిదశ ఉద్యమానికి ప్రభావితుడై

:- మహేష్ పదవ తరగతి పూర్తి అయి ఇంటర్ చదవుతున్న సమయంలో 2009 సంవత్సరం ఉద్యమం ఉదృతం అవుతున్న వేళ తన వంతుగా తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ జానపద కళాకారులు 'అమ్మసోని అమ్మ' పాట రచయిత బోడ చంద్ర ప్రకాష్, ఏపూరి సోమన్న, విమలక్క తదితర బృందాలతో ధూంధాం కళా ప్రదర్శనలు ఇచ్చాడు. మహేష్‌తో పాటు 15 మంది యువతి యువకులు ధూంధాం కళా బృందాలతో పాల్గొన్నారు. ఉద్యమంలో ఆట-పాటల ద్వారా తమ కళానైపుణ్యాన్ని అందించిన వారికి రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం తమ జీవితాలకు భరోసా లభిస్తుందని ఆశించారు. గత ప్రభుత్వంలో కొంత మంది కళాకారులనే గుర్తించి మరికొంత మందిని మరిచారు. ఈ ప్రభుత్వంలోనై భరోసా లభిస్తుందని ఆశిస్తున్నారు.


నాటి జేఏసీ చైర్మన్ కోదండ రామ్‌తో మహేష్

★ నిజమైన కళాకారులకు న్యాయం జరగలేదు: మస్కు మహేష్

:- తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టడినా నిజమైనా కళాకారులకు ప్రయోజనం దక్కలేదని,అనర్హులకు మాత్రమే లబ్ది పొందారని ఆవేదన చెందాడు. గత ప్రభుత్వం ఇంటి స్థలం, ఉద్యోగ భరోసా, నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలతో కాలం గడిపిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 వేల మంది వివిధ రకాల కళాకారులు ఉన్నారని వారి జీవితాలు ఆగమ్యగోచరంగా ఉన్నాయని మహేష్ పేర్కొన్నాడు. 2011, సెప్టెంబర్ 14న రైలురోకో సందర్భంగా అరెస్ట్ అయి కేసు కూడా నమోదు అయిందని తెలిపారు. కళాకారులు ప్రభుత్వాన్ని ఎన్ని మార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే వారు లేరని వాపోయాడు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి కళాకారులు బాధలను గుర్తించి ఆదుకోవాలని మహేష్ కోరారు.


కళాకారుని వేశాధరణలో

# వర్షాకాలంలో గొడుగులు,రెయిన్ కోట్లు అమ్మకాల జోరు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 12):ఆరోగ్యమే మహాభాగ్యమనేది ప్రఖ్యాత.ఎంత సంపద ఉన్న, ఎంత హోదా ఉన్న ఆరోగ్యంగా లేకపోతే ఇబ్బందులు తప్పవు. మనషులు కాలానికి అనుగుణంగా రక్షణ కవచాలు ఉపయోగిస్తారు.వేసవిలో టోపీలు, శీతాకాలంలో స్వెటర్లు, వానా కాలంలో గొడుగులు, రెయిన్కోర్టు లు ప్రతి వ్యక్తి వద్ద కనిపిస్తాయి. వర్షాకాలం ప్రారం భమైంది. వర్షంవచ్చినప్పుడు బయటకు వెళ్ళాలంటే తప్పక గొడుగులు వాడతారు.వర్షం పడుతుంటే బడిలో చిన్నపిల్లలకు మధ్యాహ్నం భోజనం తినిపించే తల్లుల చేతిలో గొడుగు ఉండాలి. కాగా ప్రజల అవసరం కాబట్టి గొడుగులు, రెయిన్ కోట్లు కొనడానికిఆసక్తి చూపుతారు. వర్షాకాలం ప్రారంభం ముందే వివిధ కంపెనీలు తయారు చేసిన గొడుగులు, రెయిన్ కోర్టులు మార్కెట్లో అందరిని ఆకర్షిస్తున్నాయి. వీటినే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.రంగురంగులు, ఆకర్షణీయంగా...చిన్నపిల్లలు ఇష్టపడే విధంగా ఇంద్రధనస్సు రంగుల తోపాటు వివిధ ఆకృతులో ఉన్న గొడుగులు మార్కెట్లో 100 నుంచి 250 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.పెద్దల ఉపయోగించే గొడుగులు 250 నుంచి 350 రూపాయల వరకు అందుబాటులో ఉన్నాయి. సంచార వ్యాపారస్థులు వివిధ ప్రాంతాల నుంచి గొడుగులను తీసుకువచ్చి రోడ్డుపక్కన విక్రయిస్తున్నారు. మరికొం దరు వీధి వీధి తిరుగుతూ అమ్ముకుంటున్నారు.రెయిన్ కోట్లు..వాన, చలి నుంచి రక్షణగా రెయిన్కోట్ ఉపయోగప డుతుంది. రోజువారి తప్పనిసరి అవసరాలు తీర్చుకోవ డానికి వీటిని ప్రయాణంలో ఉపయోగిస్తారు.125 సంవత్సరాలు చరిత్ర కలిగిన మొహమ్మద్ క్యాప్ మార్ట్ లో చిన్నపిల్లల రెయిన్కోట్150 నుంచి 300 రూపాయల వరకు, పెద్దల రెయిన్కోట్ 250 నుంచి 1200రూపాయల వరకుఉన్నాయి. వాన నుంచి రక్షించుకోవడానికి



రెయిన్కోట్స్- ఎంతోఉపయోగపడతాయి.వర్షం లో గొడుగుకు ఎంత డిమాండ్ ఉంటుందో రెయిన్కోట్కు కూడా అంతే డిమాండ్ ఉంటుంది. భలే గిరాయికీ అవుతుంది.మా తాతల కాలం నుంచి వ్యాపారాన్ని చేస్తున్నాం. వివిధ రాష్ట్ర ల నుంచి గొడుగులను తీసుకువచ్చి, విక్ర ఇస్తాం . . రోజు వారీగా పల్లెల నుంచి పట్టణాలకు వచ్చేవారు. పట్టణవాసులు. ఈ వర్షాకాలంలో ఎక్కువగా గొడుగులను, రెయిన్కోట్లను తీసుకువెళ్తారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా మా వద్ద లభిస్తాయి మొహమ్మద్ క్యాప్ మార్ట్ యజమాని.

# అంగన్వాడి టీచర్లకు ఆయాలకు యూనిఫారంలు పంపిణీ



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 12) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్టు, అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు యూనిఫాం, చీరలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోని గర్భిణీస్త్రీలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో అన్ని రకాల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కిట్టులో అంగన్వాడి లబ్ధిదారులు ఉపయోగించుకునే విధంగా పారాసిట్ టాబ్లెట్, వివిధ రకాల ట్యాబ్లెట్లు, అందుబాటులో ఉంటాయన్నారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మండలంలో 5118 లబ్ధిదారులకు అంగన్వాడి కేంద్రాల ద్వారా సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మజరమణ, కమిషనర్ రవీంద్రసాగర్, సీడీపీఓ శాంతిశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతిచందు, వైస్ చైర్ పర్సన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్లు నీళ్ళ భాను గౌడ్, ఈర్లపల్లి సునీతావెంకట్ రెడ్డి, సూపర్వైజర్లు తులసి, పల్లవి, సరళ, కల్పన, పద్మమ్మ, అరుణ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ప్రారంభమైన గొర్రెల అమ్మకాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 12):బక్రీద్ పండగ సమీపిస్తున్న సందర్భంగా జల్ పల్లి కార్గో రోడ్డులో గొర్రెల అమ్మకాలు ప్రారంభమయ్యాయి.జల్ పల్లి మున్సిపాలిటీ ఏర్పోర్ట్ రోడ్డులో పొట్టేళ్లు, గొర్రెలు, మేకలను అమ్మకానికి భారీగా ఏర్పాట్లు చేశారు.ఈ ఈనెల జూన్ 17న ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకోనున్నారు. అయితే బక్రీద్ సందర్భంగా జల్ పల్లిలో గొర్రెల ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి.గతేడాది ఉన్న ధరల కంటే ఇప్పుడు వేల రూపాయలు ఎక్కువ పలుకుతున్నాయి. నగరంలో గొర్రెల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.ఒక జత గొర్రెలను వ్యాపారులు రూ. 25 వేలకు విక్రయిస్తున్నారు. గత ఏడాది బక్రీద్ సమయంలో ఉన్న ధర కంటే దాదాపు రూ.8 వేలు ఎక్కువ అని వ్యాపారులు అంటున్నారు. తెలంగాణలోని జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ నుంచి కూడా హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు గొర్రెలు తరలివస్తున్నాయని, రేట్లు పెరగడానికి ఇంధన ఛార్జీలు కూడా కారణమని వ్యాపారులు చెబుతున్నారు.పండగ దగ్గర పడుతుండటంతో ధరలు మరింత పెరుగుతాయని అన్నారు. నగరానికి సమీపంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ ఏర్పోర్ట్ రోడ్డులో ఖాళీ ప్రదేశం ఉండటం దానికి తోడుఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండకుండా,అమ్మకానికి ఎంతో అనువైందన్నారు.ఇక్కడ గొర్రెలను,మేకలను కొనుగోలు చేయడానికి నగర పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు వస్తారన్నారు.బక్రీద్ సమయంలో గొర్రెలను వధించే ప్రక్రియనే ఖుర్బానీ అంటారు. ప్రస్తుత కాలంలో అపార్ట్‌మెంట్లలో ఖుర్బానీ చేసేందుకు చోటు ఉండటం లేదు.దాన్ని దృష్టిలో ఉంచుకుని కొందరు ఖుర్బానీ చేసిన తర్వాత మాంసాన్ని బంధువులు, స్నేహితులకు ఇంటికే తీసుకొచ్చి పంచిపెడుతున్నారు. అయినా నగరంలో చాలా మంది ఖుర్బానీ కోసం జంతువులను కొనుగోలు చేసే సాంప్రదాయ పద్ధతిని ఇష్టపడుతున్నారు.కేవలం హైదరాబాద్ నగరంలోనే లక్షల కొద్దీ గొర్రెలు అమ్ముడుపోతాయని అంచనా. ముస్లింలు సాంప్రదాయం ప్రకారం గొర్రెలు లేదా పశువులను బలి ఇచ్చి మాంసాన్ని మూడు సమాన భాగాలుగా విభజిస్తారు. ఒక భాగం స్నేహితులు, పరిచయస్తులు, కుటుంబ సభ్యులకు పంచుతారు. మిగతా భాగం పేదలకు ఇస్తారు. మిగిలిన చివరి భాగం గ్రహీత కోసం ఉంచుతారు. గొర్రెల విక్రయం కోసం జల్ పల్లిలో ప్రత్యేక కౌంటర్లు ఉంటాయన్నారు.

# ఏపీకి తరలిన టిడిపి నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 12): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం అమనగల్లు మండలం కేంద్రంనుండి టిడిపి నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో విజయవాడకు తరలి వెళ్లి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ యాదిలాల్ మాట్లాడుతూ ఏపీలో టీడీపీకి ఘనవిజయాన్ని చేకూర్చి పెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిడిపికి పూర్వవైభవం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిన వారిలో టిడిపి రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండే సత్యనారాయణ, నాగర్ కర్నూల్ పార్లమెంటు కోశాధికారి అర్థం నరసింహ, జిల్లా సీనియర్ నాయకులు ఎన్ టి పంచాక్షరి , గాజుల పద్మనాభం, శ్రీనాథ్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో ఆత్మహత్య



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 12): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న కోమటికుంటలో కుటుంబ కలహాలతో ఆత్మహత్య చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నేరేడుమేట్టు నుండి అల్మాస్గూడ రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 4 లో నివాసం ఉండే కాడేరు శివకుమార్ (55) లక్ష్మి దంపతులు సుమారు 15 సంవత్సరాల కావస్తున్నదని ఇరుగుపొరుగు వాళ్ళు చెప్పడం జరిగింది. ఈ మధ్యకాలంలో తన భార్య లక్ష్మితో గొడవపడుతూ ఇంటి నుంచి వెళ్లిపోయే, తిరిగి వచ్చేవాడే ఇది నాలుగైదు నెలల నుంచి జరుగుతుందని అక్కడున్న వాళ్లు తెలిపారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిన కాడేరు శివకుమార్ కోమటికుంట చెరువులో స్థానికులకు మృతిదేహంగా కనిపించాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని మీర్పేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతిదేవాన్నీ పోస్టుమార్టం మార్చురికి తరలించారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యంగా వద్దు

## – ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 12) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఫరూఖ్‌నగర్ మండల జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఆద్వర్యంలో బడి బాట కార్యక్రమంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్బంగా జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలు పునఃప్రారంభం సందర్బంగా పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తి స్థాయిలో సహకరించాలని, వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో శానిటేషన్ పనులకు సంబంధించి గ్రామ పంచాయతీలు భాద్యత తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో చదువుకు దూరంగా ఉన్న బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా మౌళిక వసతులను కల్పిస్తుందని అన్నారు. పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అధించడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బన్సిలాల్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సమగ్ర కులగణనను తక్షణమే ప్రారంభించాలి

- కులగణన పై ఈనెల 14న బీసీ ల భవిష్యత్తు సమావేశం
- జూన్ మూడవ వారంలో రాష్ట్రవ్యాప్తంగా బిసిల బస్సు యాత్ర
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున జీవో నెంబర్ 26 ప్రకారం సమగ్ర కుల గణన కోసం ప్రత్యేక కమిషన్ వెంటనే నియమించి ఇంటింటికి వె ళ్లి సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు .రాష్ట్రంలో కుల గణన నిర్వహించి, కుల జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే రాష్ట్ర క్యాబినెట్లో మరియు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కుల గణనను మొదలుపెట్టడానికి ప్రభుత్వం జీవో నెంబర్ 26ను తీసుకొచ్చి కుల గణన నిర్వహణకు 150 కోట్ల బడ్జెట్ను కూడా విడుదల చేసిందని ఆయన సంధర్బంగా గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంలు బీసీ కుల గణనకు యుద్ధ ప్రాతిపదికను చర్యలు తీసుకున్నందుకు వారికి జాజుల ధన్యవాదాలు తెలిపారు . ప్రస్థుతం కాంగ్రెస్ పాలనలా వంద రోజుల్లోనే కులగనన కోసం అన్ని చర్యలు తీసుకున్నప్పటికీ పార్లమెంటు ఎన్నికలు రావడంతో కులగణన ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. జూన్ 5వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఎన్నికల కోడ్ మునిసిపోయినందున తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సామాజిక ఆర్థిక కులగన నిర్వహించడానికి ఒక ప్రత్యేక కమిషన్ను ఏర్పాటు చేసి కమిషన్ ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటింటి సర్వే నిర్వహించి కులాల జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఆయన కోరారు. కులగనన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచుతారని విశ్వాసం బీసీలకు ఉందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద బీసీలకు పూర్తి నమ్మకం ఉందన్నారు .ఇతర రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించినందున ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఏ పద్ధతిలోనైనా బీసీ రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 14వ తేదీన హైదరాబాదులోని అఖిలపక్ష బీసీ కుల సంఘాలతో విశ్వసాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో బస్సు యాత్ర చేపట్టి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ ,బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా ,బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి ,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏరియా శ్రీనివాస్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గ గౌడ్, బీసీ మహిళా సంఘం గ్రేటర్ అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ,ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, బీసీ నేతలు పూజ మల్లికార్జున యాదవ్, ఆనుగంటి విజయ్, పాలకూరి కిరణ్, ఇంద్రం రజక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

- చదువులలో రాణించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి
- బడిబాట కార్యక్రమంలో కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్ బి నగర్ నియోకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చంపాపేట్ పాఠ్య పుస్తకాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి.

సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సకాలంలో సర్కారు అందించే సదుపాయాలను అందిపుచ్చుకొని చదువుకోవాలని పేర్కొన్నారు. చదువుతోపాటు ఇష్టమైన రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు పిల్లలకు సహకరించాలని అన్నారు. చిన్నారులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ఉపాధ్యాయులు వెన్నంటి ఉండాలన్నారు. అలాగే పిల్లల స్థాయిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలన్నారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమాలు తీసుకోవడం వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీ భవిష్యత్తు, చదువుల కోసం మీ తల్లిదండ్రులు ఎంతో శ్రమిస్తున్నారని వారు కన్న కళలను నిజం చేస్తూ యువత ఎలాంటి పెడదోవ పట్టకుండా బాగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలనే సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంచి రెడ్డి అనంత రెడ్డి, ఏ.ఏ.పి.సి చైర్మన్ పోల్దాస్ చంద్రమ్మ, మరియు భాగ్య లక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మి, సుధేష్ణ, అజిత, వెంకటదేవి, జ్యోతి, రజిత, రామ్ రెడ్డి, నంద్యాల కావ్య, బీజేపీ చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనిర్ నాయకులు రాంపురం శ్రీనివాస్, బనుక రమేష్, బిహారీ ప్రసాద్, అంజి, రామ్ అంజి, శివ, రంగా రెడ్డి, నరసింహ, రాజ్ వర్ధన్ రెడ్డి, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

## మండల విద్యాధికారులకు వినతిపత్రం అందుచేత



యాచారం, మేజర్ న్యూస్ ( జూన్ 12): యాచారం మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులు నుండి డొనేషన్ల పేరుతో అధిక పీసులు వసూలు చేయడానికి పాల్పడిన, పుస్తకాల అమ్మకని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో యాచారం మండల విద్యాధికారులకు విద్యార్థి సమస్యల పైన దృష్టి సారించాలని వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ... చదువుల పేరుతోటి పేద విద్యార్థుల నుండి అధిక పీసులు వసూలు చేయడానికి వారు ఖండించారు. ప్రవేట్ పాఠశాలలో స్కూల్ యూనిఫామ్ పేరుతో అధిక డబ్బులు వసూలు చేయడం వారు తప్పు పట్టారు. అటువంటి ప్రవేటు యజమాన్యాలపై చర్యలు తీసుకుని, పాఠశాలను జీవ ప్రకారంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మద్దెల శ్రీకాంత్, ఇబ్రహీంపట్నం డివిజన్ ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు విప్లవ కుమార్, డివైఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపురం డివిజన్ అల్కాపూరి కాలనిలో హార్కరే వెంకట రమణారావు కుటుంసభ్యులను పరామర్శించిన సబితమ్మ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :ఆర్కేపురం డివిజన్ సీనియర్ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ బి అర్ ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్ బావ అయినా అల్కాపూరి నివాసి రమణారావు గత ఆదివారం రోజున ఆకస్మాత్తుగా మరణించారు, విషయం తెలుకొన్న మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు వెల్లి వారి కుటుంబసభ్యులైన భార్య సుహాసిని, కుమారులు కార్తీక్, ప్రతిక్, మౌనిక్ రావు లను పరామర్శించారు ఈ కార్యక్రమం లో మురుకుంట్ల విజయభారతి, డివిజన్ %దీతీం% అధ్యక్షుడు పెండ్యాల నగేష్ నాయకులు సాజీద్ గొడుగు శ్రీనివాస్ నెలకొండ శ్రీనివాస్ రెడ్డి రాం నర్సింహా గౌడ్ కంచర్ల శేఖర్ జైశ్రీమ్మనారాయణ పెంబర్టీ శ్రీనివాస్ మహేందర్ కుమార్ లిక్కి ఊర్మిళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ మహంకాళి నగర్ లోని సీసీ రోడ్ల కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై త్వరలో నిర్మాణ పనులు మొదలుకానున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంద్ర హిల్స్ శివాలయం జంక్షన్ వద్ద సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ అక్కడ వాటర్ లికేజీని గమనించి సంబంధిత అధికారులతో మాట్లాడి లీకేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఇంద్ర హిల్స్ శివాలయం జంక్షన్ సీసీ రోడ్డు విషయమై కాంట్రాక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని అన్నారు. అతిత్వరలో నిర్మాణ పనులు మొదలుపెట్టి, జంక్షన్ రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని అన్నారు. నిర్మాణ పనులు పూర్తయిన తరువాత వాహనదారులు కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా ప్రయాణం సాఫీగా చేయవచ్చని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకట్ నాయక్, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.